


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

18వ వసంతంలోకి ...

శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 05


## భూమి హక్కుల రికార్డుగా
# భూ భారతి పోర్టల్

**- అసైన్డ్ భూములు ఉన్నవారు ఆ భూములు అమ్మవద్దు, కొనవద్దు సాగుచేసుకోవచ్చు.**

**- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**
భూమి హక్కుల రికార్డుగా భూ భారతి పోర్టల్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో భూ భారతి చట్టంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యాతిదిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను సాగు చేస్తున్న రైతులు అ భూములు ఇతరులకు అమ్మవద్దని ఆ భూములు ఎవరు కొనవద్దని సూసించారు. భూమి లేని ప్రజలు సాగు చేసుకునేందుకే నాడు భూములు వారికి ఇవ్వడం జరిగిందన్నారు.
( మిగితా..2లో )



## భూభారతి చట్టం ద్వారా
# రైతు భూసమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**పెంచికల్ పేట,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. ( మిగితా...2లో )

## భూభారతి చట్టం అమలుతో
# మండల స్థాయిలోనే ప్రజల భూ సమస్యల పరిష్కారం

**- లక్ష్మణచందా భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**లక్ష్మణచందా ,సూర్య మేజర్ న్యూస్ :**
భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం లక్ష్మణచందా మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్,



తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్నిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు.
క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చన్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు.( మిగితా...2లో )

# విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం -2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు.
( మిగితా...2లో )

## భూభారతి నూతన చట్టంపై ప్రతి రైతు
# అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్ :**
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండల




కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్,జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్,కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్యలతో కలిసి హాజరయ్యారు.
( మిగితా...2లో )

# భూ భారతితో భూమి సమస్యలు పరిష్కారం

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్,ఏప్రిల్,25, సూర్య మేజర్ న్యూస్ :**
భూభారతి చట్టంతోఅనేక భూమి సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శుక్రవారం నార్నూర్, గాదిగూడ మండలాల్లో భూభారతి, ఆర్ ఓ ఆర్ చట్టంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధితోపాటు, మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని రైతులు ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పలువురు రైతులు భూభారతి చట్టంపై కలెక్టర్కు వివరించిన అనంతరం కలెక్టర్ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు






సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను కల్పించుకొని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, తహసీల్దార్ విజయనందం, ఎంపీడీవో, ఎంపీ ఓ వివిధ శాఖల అధికారులు, రైతులుతదితరులు పాల్గొన్నారు.

### భూమి హక్కుల రికార్డుగా

# భూ భారతి పోర్టల్

### - అసైన్డ్ భూములు ఉన్నవారు ఆ భూములు అమ్మవద్దు, కొనవద్దు సాగుచేసుకోవచ్చు.- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**

ఈ విషయాన్ని రైతులు ప్రజలు గ్రహించాలి అన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి చట్టం అవకాశం కల్పించిందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు పాస్ పుస్తకాల్లో భూమిపటం భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టంలో రెండు అంచనా వ్యవస్థను ఏర్పాటు చేయనుందన్నారు. భూధార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందన్నారు. వారసత్వంగా



వచ్చిన భూములకు విటేషన్ చేసే ముందు నిర్నిత కాలంలో విచారణ చేస్తారన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన విటేషన్ చేసి రికార్డులను నమోదు నమోదు పాస్ పుస్తకాల్లో భూమి పటం భూసంస్థల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ సాబావత్ మోతీలాల్ మాట్లాడుతూ భూదార్ కార్డులను జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం ఇంటి స్థలాలు ఉపాధి వ్యవసాయ భూములకు హక్కుల రికార్డు రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ వంటివి ఈ భూ భారతిలో పొందుపరిచి ఉన్నాయని, ఈ విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. గతంలో ఉన్న ధరణి చట్టం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ, తహసిల్దార్ జ్యోష్ణ, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీటీసీ లు కారుకూరి రామచందర్, ముడిమడుగుల మహేందర్, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, కంకటి శ్రీనివాస్, నాతరి స్వామి ,చింతం స్వామి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

---

### భూభారతి చట్టం ద్వారా రైతు

## భూసమస్యల పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, చిత్త ద్వారా భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు.

ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి లో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు



న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్ బి లో వేల ఎకరాల భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశపెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భూభారతి చట్టంలో ప్రతి సర్వే నెంబర్ కు భూదార్ కార్డులు జారీ చేస్తారని, అప్పీలు వ్యవస్థ, వారసులకు నోటీసుల జారీ, పట్టా మార్పిడి జరిగే ప్రతి కమతంకు మండల సర్వేయర్ల నక్ష జతపరచడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా




మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# నంబర్ ప్లేట్లు మార్చి

## వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, ఏప్రిల్,25,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో వాహనం నంబర్ ప్లేట్లు మార్చి వేరే నెంబర్లు పెట్లతో తిరుగుతున్న ఇద్దరిపై కేసరి నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రాథోడ్ సతీష్ ద్విచక్ర వాహనానికి తన నెంబర్ కాకుండా బేలాకు సంబంధించిన కారు నెంబర్తో తిరుగుతున్న సందర్భంలో, అతనిపై ట్రాఫిక్ చలాన్లు, జరిమానాలు పడాలని దురుద్దేశంతో నంబర్ ప్లేట్ మార్చడం జరిగిందని తెలిపారు. అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ లో సూర్యవంశీ ప్రకాష్ ముత్యంపేటకు సంబంధించిన వ్యక్తి వాహనానికి ఇతర నెంబర్ వేసుకొని నడపడం వల్ల ఇతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇతని న్యాయస్థానం నుండి అనుమతి తీసుకున్న తర్వాత అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి నేరాలు మరెవరు పాల్పడకుండా ఉండాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



---

### భూభారతి చట్టం అమలుతో మండల స్థాయిలోనే ప్రజల భూ సమస్యల పరిష్కారం - లక్ష్మణచందా భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి....**

సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి నూతన చట్టంపై

## ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆరు ఓఆర్ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించింది అని, ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి / సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్య సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి పోర్టల్ వల్ల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోగా వివాదాలు, గొడవలు పెరిగిపోయాయని, భూ భారతి చట్టం ద్వారా ఎలాంటి వివాదాలు లేని భూ పంపకాలు, పట్టా మార్పిడులు జరుగుతాయని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో సంవత్సరాలకు కొనుగోలు చేసి 2020 సంవత్సరంలో సాదా బైనమా కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ సాదా బైనమా క్రింద అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. పార్ట్ బి క్రింద నమోదైన భూములు ధరణి పోర్టల్ లో కనపడలేదని, భూభారతి చట్టంలో ఈ భూములు పరిష్కరించబడతాయని తెలిపారు.

కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని, ప్రతి రైతు చట్టంలో పొందుపరిచిన అంశాలను తెలుసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను తెలుగుతోపాటు రైతుల అభ్యర్థన మేరకు మరాఠీ భాషలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సారంగాపూర్, ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన తాటిపర్తి మనోహర్కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన 9.55లక్షల చెక్కును శు



క్రవారం బీజేఎల్పీ నేత నిర్మల్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని సకాలంలో స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు కాల్వ నరేష్, మాజీ ఎంపీటీసీ రాజు, విలాస్, తిరుమల చారి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# యు పి ఎస్ సి లో

## 949 ర్యాంకు సాధించిన జిల్లా వాసి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్25,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని కౌటాల మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన రాంటెంకి





సుధాకర్ యు పి ఎస్ సి లో 949వ ర్యాంకు సాధించడం గర్వ కారణమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గల సూర్యచంద్ర మండల సమాఖ్య భవనంలో ఇటీవల యు పి ఎస్ సి విడుదల చేసిన ఫలితాలలో 949 ర్యాంకు సాధించిన సుధాకర్ తల్లిదండ్రులు రాంటెంకి లలిత -సోమయ్య లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం బాదంపల్లి నుండి రాంటెంకి సుధాకర్ యు పి ఎస్ సి పరీక్షలో 949 ర్యాంకు సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ తమ కుమారుడిని ఈ స్థాయికి తీసుకురావడం పలువురికి ఆదర్శమని, సుధాకర్ ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా యువత అన్ని రంగాలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, మండల సమస్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్25,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని అడదస్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



అందించాలని లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తుందని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం త్రాగునీటి వనరుల లభ్యతను పరిశీలించారు. వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న త్రాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాలలో అవసరమైనతే కొత్త బోరు బావులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నీటి సరఫరా శాఖ ఇంజనీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

# వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కౌటాల,ఏప్రిల్25,సూర్య మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనులను చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మండల సమాఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకొని నూతన ఆలోచనలతో వ్యాపారంలో ముందుకు సాగాలని అన్నారు. ఒకే రకమైన వ్యాపారాన్ని కాకుండా వివిధ రకాలను ఎంపిక చేసుకొని మార్కెట్ అవసరాలను గుర్తించి తదనగుణంగా



వ్యాపారం కొనసాగించాలని తెలిపారు. వ్యాపారంలో లావాదేవీలతో కూడిన రిజిస్టర్ల నిర్వహణ చాలా కీలకమని, ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో మహిళలకు ప్రత్యేక అవకాశం కల్పిస్తామని తెలిపారు. డైరీ పార్లర్, పౌల్ట్రీ వ్యాపారాల స్థాపనకు అవకాశం ఉందని, మహిళలు వినియోగించుకోవాలని, పుట్టగొడుగుల పెంపకం కొరకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ అనేక అంశాలలో వ్యాపారం సాగించేందుకు అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ సమర్థవంతంగా చేపట్టినట్లయితే మరింత భారీ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. చిరుధాన్యాల డిమాండ్ కు అనుగుణంగా వ్యాపారం సాగించినట్లయితే మార్కెటింగ్ కు సహకరిస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని, 400 చదరపు గజాల నుండి 600 చదరపు గజాల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణానికి దశలవారీగా బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహణ ర్యాలీ

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మంచిర్యాల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో అవగాహన కార్యక్రమంలో ర్యాలీలు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మనమంతా కలిసికట్టుగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ దోమలు పెరగకుండా ,దోమలహాలు లేకుండా చేసుకొని, దోమలు కుట్టకుండా చర్యలు చేపడతాము. అదేవిధంగా మనకు సమయం ఆసన్నమైంది, ఆవిష్కరణలను ఉపయోగించుకుందాం అనే నినాదంతో 2030 నాటికి దేశము నుండి రాష్ట్రము జిల్లా నుండి మలేరియా నిర్మూలనలో చర్యలు చేపడతాము అని తెలియజేసినారు. దోమలు గుడ్లను పెట్టకుండా ,నీటి నిల్వ ప్రదేశములను వారానికి ఒకసారి తీసివేయాలని, ప్రతి వారంలో ఒకరోజు డ్రై డే పాటించాలని ,తర్వాత పెరిగిన దోమలను చంపడానికి కుట్టకుండా ఉండడానికి దోమతెరలను వాడాలనిచ, గుడ్డు నుండి లార్వాలు పెరిగి




సమయంలోనే నిర్మూలన చర్యలు చేపట్టుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో 2025 సంవత్సరంలో 23,375 మందికి పరీక్షలు చేయడం జరిగినదని అందులో ఒకరికి మాత్రమే మలేరియా నిర్ధారణ జరగడం అయినది మరియు మందులు వాడించి, చుట్టుపక్కల ఇండ్లలో దోమల మందు పిచికారి చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 2024 సంవత్సరంలో 1, లక్ష 7924 మందికి రక్త పరీక్షలు చేసి రెండు మలేరియా కేసులు మాత్రమే నిర్ధారణ జరిగినవి అన్ని కేసులు కూడా ఎలాంటి సమస్యలతో లేవు మందులతో నయం చేయడం జరిగినది. జిల్లాలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుచున్నది. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో దోమల మందు పిచికారి చేయడం జరిగినది. అదేవిధంగా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలోని అన్ని శాఖలతో పంచాయతీరాజ్ ,మున్సిపాలిటీ ,సంక్షేమ శాఖ ,ట్రైబల్ వెల్ఫేర్ ,ఎస్సీ వెల్ఫేర్ మొదలైన డిపార్ట్మెంటులతో సమన్వయం చేస్తూ డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగినది. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రక్త పరీక్షలు చేయడానికి లాజిస్టిక్స్ అందుబాటులో ఉంచడం జరిగినది. ప్రజలందరూ జాగ్రత్త పడాలని దోమలు కుట్టకుండా ,పుట్టకుండ చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈరోజు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. ఆశ ,ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో సందర్శించేటప్పుడు కీటక జనిత వ్యాధుల పైన దోమలు కుట్టకుండా ,పెరగకుండా తీసుకోవలసిన చర్యల పైన అవగాహన కలిగించాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శివప్రతాప్ ,డాక్టర్ అశోక్ ,డాక్టర్ సునీత ,డాక్టర్ అమర్ ,డాక్టర్ రాము, డాక్టర్ రజిత ,ఆర్ వి ఎస్ కే వైద్య సిబ్బంది నాందేవ్ ,జగదీష్ ,సబ్ యూనిట్ అధికారులు అల్లాడి శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేషన్ మూర్తి కమ్యూనిటీ ,హెల్త్ అధికారి సుమన్ ,పద్మ ,సంతోష్ ,మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ ,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు

### నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్ , సూర్య మేజర్ న్యూస్** మండలంలోని చించోలి (బి), బోరిగం, స్వర్ణ, మలక్ చించోలి,బీరవెల్లి, గ్రామాలలో జొన్నల కొనుగోలు కేంద్రాలని శుక్రవారం రోజు బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని ఆయన కోరారు. కనీస మద్దతు ధర 3371 రూపాయలు ఉందని రైతులకు దూర భారం కాకూడదని ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నరేష్, రాంశంకర్ రెడ్డి,ముత్యంరెడ్డి,విలాస్,నారాయణ రెడ్డి,రాజేందర్ రెడ్డి,సాహెబ్ రావ్,గంగారెడ్డి,చెన్న రాజేశ్వర్,కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి నారాయణ,గంగాధర్,శేఖర్,రాంరెడ్డి, ఇప్ప భూమారెడ్డి,పోతన్న, తిరుమల చారి,ఈర్ల విజయ్,దయాకర్ రెడ్డి,మాణిక్ రెడ్డి, పఠాని నర్సయ్య,తోట భోజన్న,మోహన్,అంబాజీ, రతన్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

### ధరణితో ధనికుల కే లాభం జరిగింది.

### - భూ భారతి పేద రైతులకు వరం- ఎమ్మెల్సీ దండే విఠల్.

**కాగజ్నగర్ , ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్** సిర్పూర్ నియోజవర్గం పెంచికలపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన నూతన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో లిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తొలి పాటు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే , మరియు జాయింట్ కలెక్టర్ డేవిడ్ , కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ,మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ధరణి ధనవంతులకు లాభం చేసింది తప్ప పేద ప్రజలను అభాసు పాలు చేసింది అని అన్నారు. భూ భారతి చట్టం తో పేద ప్రజలకు ధరణి వల్ల నష్ట పోయిన వారికి ఊరట కలుగుతుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టం పై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు.



## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో

# భోజనం చేసిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్,ఏప్రిల్ 25,సూర్య మెజార్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని రుచిని నార్నూర్ మండలంలోని జె ల్లపల్లి గ్రామంలోని సుకుమార్



సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా భోజనం చేసి, కుటుంబ సభ్యులను సన్మానించారు.అనంతరం నార్నూరు మండలంలోని బాలాపూర్ గ్రామ చెరువులో చేపడుతున్న చెరువు పూడిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పూజలు చేసి పనులు ప్రారంభించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ ఎమ్మెల్యే

**గుడిహత్నూర్,ఏప్రిల్ 25 మేజర్ సూర్య న్యూస్:**



మండలంలోని తోషం గ్రామంలోని సోయం సతీష్, ఉమారాణి,నూతన వధూవరులను ఎంపీ గోడం నగేష్ మరియు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట తిరుమల గౌడ్, ప్రీతం రెడ్డి, షగీర్ ఖాన్ జమీల్ అలీమ్, సదానంద్ బ్రహ్మానంద్, కుంట నారాయణ, శైలేందర్, తాడేపల్లి గంగాధర్ మాజీ జెడ్పిటిసి రాజు , గ్రామస్తులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో అద్దె వాహనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో వివిధ గనులు మరియు డిపార్ట్మెంట్ లలో యూనిట్ రేట్ సిస్టం ప్రకారం అద్దె ప్రాతిపాదికన 5 సంవత్సరాలు /3 సంవత్సరాల పాటు వినియోగించేందుకు 4 ( నాలుగు) 2 డబ్ల్యూ డి/ 4 డబ్ల్యూ డి (వీల్ డ్రైవ్) వాహనాల కోసం ఆసక్తి గల వారి నుంచి టెండర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి ప్రాజెక్టుల కోసం భూనిర్వాసితులు ఐన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తుకు చివరి తేది మే 14వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఉంటుంది. పూర్తి వివరాల కోసం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్చేస్ డిపార్ట్ మెంట్ లేదా కంపనీ వెబ్ సైట్ ను సదర్శించాలని పేర్కొన్నారు.

## బెల్లంపల్లిలో లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ధర్నా

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ బెల్లంపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో మర్రి రాఘవయ్య, జిఎస్/ఎన్ ఎఫ్ ఆర్ ఐ పిలుపు మేరకు ఈరోజు బెల్లంపల్లి లాబీ లో లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలపై ధర్నా చేయడం జరిగింది. రైల్వే బోర్డు యొక్క ప్రవేశ పెట్టిన మల్టి డిసిప్లినరీ కమిటీ లోకో పైలట్ వర్కింగ్ విషయమై అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ఈరోజు ధర్నాలో చర్చించడం జరిగింది. అలాగే కిలోమీటర్ అల్లోవాన్స్ 25 శాతం పెంచాల్సిందిగా, కిలో మీటర్ అలౌవాన్స్ నుండి 70 శాతం ఇన్కమ్ టాక్స్ ఎక్సెంప్ట్ చేయాల్సిందిగా, అలాగే ఎన్పీఎస్ మరియు యుపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని ,లోకో పైలట్ ను ఇన్సెంటివ్ కేటగిరీ కింద చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సెక్రటరీ జి.శివ, వర్కింగ్ ఛైర్మెన్ కోడూరు అజయ్, వైస్ ఛైర్మన్ కంచన్ కుమార్, డివిజనల్ అండ్ జోనల్ యూత్ సభ్యులు, వి.శ్రీనివాన్,తుషార్ కుమార్, రవినాష్ కుమార్, సంఘ్ సీనియర్ సభ్యులు తిరుపల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు స్థల పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు కొరకు స్థలం పరిశీలన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అన్నారు. శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి



మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డంపింగ్ యార్డుల కొరకు ఆర్డిఓ హరికృష్ణ, మండల తాసిల్దార్ జోష్న లతో కలసి పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా డంపింగ్ యార్డుల ఏర్పాటు కొరకు బెల్లంపల్లి మండలంలోని పాలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు.

## ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజాక్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల టీజీఈజాక్ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో భారతీయులపై టెర్రరిస్టులు దాడికి నిరసనగా,చనిపోయిన వారి ఆత్మల కి శాంతి చేకూరాలని శుక్రవారం టీఎన్జీవో భవన్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో టీజీఈజాక్ చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని




అన్నారు.చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు.ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు.మంచిర్యాల జిల్లా సెక్రటరీ జనరల్ కే.వనజా రెడ్డి మాట్లాడుతూ తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని అన్నారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీఈజాక్ రాష్ట్ర నాయకులు పర్వతి సత్యనారాయణ,మంచిర్యాల జిల్లా అడిషనల్ సెక్రటరీ జనరల్ శంకర్,కో చైర్మన్లుచక్రపాణి ,క్రిష్ణ. వెంకటేశ్వర్లు,సుభాష్ ,సుమిత్,సంజీవ్ గారు,రమేష్,వేణుగోపాల్,సత్తయ్య, ప్రభాకర్,శ్రీపతి బాపు రావు,పొన్న మల్లయ్య,దుర్గా ప్రసాద్,మూర్తి,రాజేశ్వర్,డిప్యూటీ చైర్మన్లు భూముల రామ్మోహన్,సుధాకర్,వైస్ చైర్మన్లు మోహన్,రాజ వేణు,బాపు,మనోజ్, జయకృష్ణ,గంగాధర్,రవీందర్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## వేదాస్ ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 25,సూర్య మేజర్ న్యూస:** మంచిర్యాల జిల్లా విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ అండ్ అసోసియేషన్, విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో భారతీయులపై టెర్రరిస్టులు దాడికి నిరసనగా,చనిపోయిన వారి ఆత్మలకి శాంతి చేకూరాలని శుక్రవారం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వేదాస్ నాయకులు వీరచారీ మాట్లాడుతూ భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని అన్నారు.చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు.ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఉగ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమం లో వేదాస్ రాష్ట్ర,జిల్లా నాయకులు,విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జన్నారంలో వ్యాపార సంస్థలు బంద్

**జన్నారం, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం పహల్గాంకు వ్యతిరేకంగా వ్యాపార సంస్థలు ఉదయం నుంచి బందు పాటించారు. హొటల్లు, వ్యాపార సంస్థలు, టీ కొట్టులు అన్ని రకాల దుకాణాలు బందు పాటించారు. హిందువులపై జరిగిన దాడికి నిరసనగా జన్నారం మండలం మురిమడుగులో




గురువారం సాయంత్రం యూత్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. జన్నారంలో హిందువులు, బిజెపి ఆధ్వర్యంలో బందు పాటించడం జరిగింది. ఈ ర్యాలీలో గోళి చందు, దండవేణి శ్రీధర్, మురిమడుగు యూత్ అధ్యక్షులు అమరకొండ రాజేష్, యాదగిరి అభిలాష్ రావు, దుర్గం వంశీ, గద్దల పవన్ కుమార్, బోర్లకుంట రాజు వెంకట్, శ్రీకాంత్, జాడి రాజేందర్, జాడి మల్లయ్య, ఏబీవీపీ ఇన్చార్జ్ పందిరి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో టెక్నో డాన్స్ అకాడమీ వేసవికాల నృత్య శిక్షణ శిబిరం ఏర్పాటు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్:**


మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో టెక్నో డన్స్ అకాడమీ వారు గత 1999వ సంవత్సరం నుండి బెల్లంపల్లి పట్టణంలో ఎంతోమంది నృత్య కళాకారులను తీర్చిదిద్ది వారిని సినీ, టీవీ రంగంలో ఉన్నత స్థాయిలో మరియు విదేశాల్లో డాన్స్ స్కూల్ నడిపించడం జరుగుతుంది.



ఎందరిందరినో అద్భుతమైన డ్యాన్స్ మాస్టర్లను అందించిన ఏకైక సంస్థ టెక్నో డాన్స్ అకాడమీ అని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులను, యువతి, యువకులను, శారీరక, మానసిక, ఉల్లాసం కోసం మరియు వారిలో సృజనాత్మక శక్తిని పోటీతత్వాన్ని పెంపొందించడం కొరకు 25వ తేదీ శుక్రవారం రోజు నుండి మే 4వ తేదీ వరకు బెల్లంపల్లి పట్టణంలోని అభ్యాస స్కూల్ బాబు క్యాంపు బస్తి లో వేసవి కాల నృత్య శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, టెక్నో డాన్స్ అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రాండ్ మాస్టర్ హనుమండ్ల మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ రాజలింగు, 32వ వార్డు కౌన్సిలర్ నీలి కృష్ణ, రేణికుంట్ల శ్రీనివాస్ అడ్మినిస్ట్రేట్యా వైస్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, టెక్నో కొరియోగ్రాఫర్ ఆర పెల్లి సాయి కృష్ణ, డాన్స్ మాస్టర్ కోన వంశీ, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలాపూర్‌లో మలేరియా వ్యాధిపై అవగాహన

**జన్నారం, ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం తపాలాపూర్ గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా వ్యాధిపై శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఎం ఎన్ హెచ్ ఓ సందీప్ అన్నారు. దోమలు కుట్టకుండా మరియు దోమలు పుట్టకుండా చూసుకోవాలని లేకుంటే ఇబ్బంది పడవలసిన అవసరం ఉంటుందన్నారు. అదేవిధంగా పరిసరాలు పరిశుద్ధంగా ఉంచుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, కుండలు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని మలేరియా వ్యాధి వ్యాప్తి, వ్యాధి రక్షణ లోకి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, శ్రీ పెల్లి రమేష్, పంచాయతీ కార్యదర్శి జయ, ఆశ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్.**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను







అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో లబ్ధిదారుల జాబితాలో అర్హులను గుర్తించాలన్నారు. నియోజక వర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో

# నల్ల బ్యాడ్జీలు ధరించి

### సంతాపం తెలిపిన ముస్లిం సోదరులు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కాశ్మీర్ లో యాత్రికులపై జరిగిన దాడికి నిరసనగా పట్టణంలో అన్ని మసీదులలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్ధనలు చేసి, వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన ముస్లిం సోదరులు మొన్న రాత్రి లష్కరేతోయిబా ఉగ్రవాదులు కాశ్మీర్ లోమీ పహగంవ్ వద్ద అమాయకులైన టూరిస్టులపై దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటనకి నిరసనగా శుక్రవారం ఉదయం పట్టణ ముస్లిం సోదరులు మేరాజ్ మస్జిద్ నందు సమావేశం కావడం జరిగింది.
ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అబ్దుల్ అజీజ్, అక్బర్ అలీ, యాకుబ్ అలీ మాట్లాడుతూ..కాశ్మీర్ లోని పహల్గాం గ్రామం లో ఉగ్రవాదులు చేసిన ఘోరా ఘట్టనా యావత్ భారత దేశాని కలిచివేసిందని ఈ ఘటనను భారత ముస్లిం సోదరులు అందరం ఖండిస్తున్నామని జరిగిన ఈ ఘటన ఒక తోటి భారతీయుడికి జరిగిన అన్యాయంగా భావించాలని అంతే కానీ కొందరు వారి రాజకీయ స్వలాభం కోసం మతాల పేరుని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఆర్ ఎ డబ్ల్యు ఇంటెలిజెన్స్ అధికారులు ఉగ్రవాదుల దాడి ప్రమాదం ఉందని సమాచారం ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తోందని చనిపోయిన వారిలో అన్ని మతాలకు సంబంధించిన వారు ఉన్నారని అధికారిక నివేదిక విడుదల చేసినప్పటికీ కూడా మానవతా దృక్పథంతో స్పందించాల్సిన



బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ సంఘటనకు నిరసనగా మానవతా దృక్పథంతో కుల,మత, రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్క దేశ పౌరుడు మానవత హృదయంతో స్పందించి మరణించిన వారికి,క్షతగ్రతుల కుటుంబానికి అండగా నిలవాలని భారతదేశంలో శాంతి నెలకొల్పడానికి అందరూ కృషి చేయాలని ఇస్లాం మతం అనేది హింసని సహించదని శాంతిని నెలకొల్పోవడమే ముఖ్య ఉద్దేశమని టెర్రరిజాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థలకు తగిన బుద్ధి చెప్పాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు మేరాజ్ మసీద్ నుండి రాజీవ్ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టడం జరుగుతుందని ముస్లిం మైనారిటీ సోదరులు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీ సోదరులు ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, అక్బర్ అలీ, మేరాజ్ మస్జిద్ సదర్ యాకుబ్ అలీ, బిలాల్ మస్జిద్ సదర్ ఆరిఫ్, డాక్టర్ సలీమ్,ఖాజా షరీఫ్, ఖాజా, ఇస్మాయిల్, అజాం, ఖాన్,సర్మాన్, ఖలీం, అంకుష్,రియాజ్,షఫీ, ఖాదర్, హఫీజుద్దీన్, మేరాజ్, అన్ని మస్జిద్ ల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### తాగు నీరులేక ఇబ్బంది పడుతున్న గిరిజన మహిళలు.

### - పట్టించుకోని కార్యదర్శి

**నేరేడిగొండ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని మంగల్ మోట గిరిజన గ్రామంలో తాగటానికి నీరు



లేక మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు గ్రామంలో బోర్ల్ చెడిపోయి ఉన్నాయని వాటిని బాగు చేయించాలని పంచాయతీ కార్యదర్శి విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ మహిళలు వాపోయారు ఇకనైనా అధికారులు స్పందించి మంగల్ మోటా గ్రామానికి తాగునీరు అందించాలని లేదా బోర్లు బాగు చేయించాలని కోరుతున్నారు.

## కొరటికల్ కొవ్వొత్తుల ర్యాలీ

**మామడ,ఏప్రిల్25,సూర్య మేజర్ న్యూస్ :**

పహల్గంలో జరిగిన భయానక ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ మామడ మండలం కొరిటికల్ గ్రామంలో పార్టీలకు అతీతంగా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి గ్రామ పంచాయతీ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకులతో పాటు యువకులు పెద్ద పాల్గొన్నారు.

## పొన్కల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**మామడ,ఏప్రిల్25,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో శుక్రవారం రూ. 15 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఇందులో నాయకులు మంగు లింగన్న, సల్కం శేఖర్, రెడ్డి నర్సారెడ్డి, అట్ల ఉమేష్, కోరుట్ల గంగన్న గ్రామ ప్రజలు కూడా ఉన్నారు.

### బుద్ధుని జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లా సిర్పూర్ టీ, మండల కేంద్రంలోని మీని ట్యాంక్ బండ్ (నాగమ్మ చెరువు ) వద్ద మే 12న భగవాన్ బుద్ధుని 2569వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లిడాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్లి ను కాగజ్నగర్ (కోసిని) లోని ఆయన నివాసంలో శుక్రవారం కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు.అనంతరం జయంతి ఉత్సవ పోస్టర్లను లిడాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్లి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బుద్ధుని జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఉగ్రదాడికి నిరసనగా భీమిని లో కొవ్వొత్తుల ర్యాలీ

**భీమిని,ఏప్రిల్ 25, సూర్య మేజర్ న్యూస్**

జమ్మూ- కాశ్మీర్ లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా భీమిని మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో




శాంతియుత ర్యాలీ నిర్వహించారు. దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారు. అమాయకులైన పౌరులు, పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం అనాగరిక, అమానవీయ చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాధం లక్ష్మీనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్,, మాజీ ఎంపీటీసీ దుర్గం ప్రభాకర్, శేఖర్, నాయకులు శ్యామ్ రావు, నవీన్, శ్రీధర్, రామన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రామకృష్ణపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కి విన్నపం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 24, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణ ప్రజల సౌకర్యార్థం మంచిర్యాల వయా



క్యాతనపల్లి ,బి జూన్, రామాలయం, ఆర్కే-1 వరకు రెండు బస్సులు వేసి నడిపించాలని మంచిర్యాల డిపో మేనేజర్ గోలి శంకర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. క్యాతనపల్లి వద్ద నిర్మించబడిన రైల్వే ఓవర్ బ్రిడ్జి వల్ల రోడ్డు రవాణా మెరుగ్గా మారిందని, ప్రజల రాకపోకలకు అనువుగా ఉన్నందున బస్సు సర్వీసు అవసరమని కోరటం జరిగింది. దీనికి డిపో అధికారులు సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో తప్పకుండా బస్ నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, నాయకులు గొపు రాజం, పలిగిరి కనకరాజు, రాం సాయి, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సంఘాల పేరుతో దోపిడీకి ప్రయత్నిస్తున్న వ్యక్తి అరెస్టు

**నేరడిగొండ ఏప్రిల్ 25 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో సామాజిక సంఘాల పేరుతో దోపిడికి ప్రయత్నిస్తే అట్టివారిపై నిఘా ఏర్పరిచి అరెస్టు చేస్తామని సీఐ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరడిగొండ పోలీస్ స్టేషన్లో అరెస్ట్



అయిన జాదవ్ ( టైగర్ గ్రూప్ ఆఫ్ అధ్యక్షుడు ) పై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు. మండలంలో రౌడీయిజం సామాజిక సంఘాల నాయకులు దోపిడీలకు బెదిరింపులకు పాల్పడే వారిపై ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మితిమీరి ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. పశువులతో వెళుతున్న వాహనమును ఆపి బెదిరింపులకు పాల్పడిన జాదవ్ గోపాల్ పై పశువుల యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు యూ/సెంక్షన్ 309(5),324(2)ఆర్/డబ్ల్యూ 3(5)బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు ఇకపై చట్ట వ్యతిరేక పనులు సామాజిక సేవ సంఘాల పేరుతో వసూళ్లు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కేసులు పెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.